క్లుప్తంగా

రంగనాథన్‌కు నివాళులు



నివాళులర్పిస్తున్న ఉద్యోగులు, పాఠకులు

మంచిర్యాలఅర్బన్: భారతదేశ గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచేంద్రియాలకు దీటుగా గ్రంథాలయ శాస్త్ర పంచ సూత్రాలను అమలు పరిచిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు మురళీ, కృతిన్, చక్రవర్తి, సంపత్‌కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

కళాజాత ప్రదర్శన

దండేపల్లి: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారధి కళాకారులు దండేపల్లిలో సోమవారం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పచ్చదనంగా ఉంచాలని కళాకారులు తమ పాటల ద్వారా ప్రజలకు వివరించారు. సీజనల్ వ్యాధులు, డెంగీ, తదితర వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాకారులు రమేష్, మురళీ, పోషం, శ్రీనివాస్, కిష్టయ్య, కృష్ణ, రవీందర్, సత్యనారాయణ, లక్ష్మీ, సంధ్య పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

మందమర్రిరూరల్: జర్నలిస్టులకు అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని డీజేఎఫ్ మండల అధ్యక్షుడు మోతనపల్లి బద్రి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం డీటీ రవీందర్‌కు వినతిపత్రం అందించారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజుల్లో రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట డీజేఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బుంగ సురేందర్ ఉన్నారు.

సభ్యత్వ నమోదు

నస్పూర్: పట్టణ పరిధిలోని విలేజ్ నస్పూర్ మండల ప్రాథమిక పాఠశాలలో డీటీఎఫ్ నాయకులు ఉపాధ్యాయుల నుంచి సోమవారం సభ్యత్వ నమోదు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆసంపల్లి రమేశ్ మాట్లాడుతూ.. బదిలీలు పొందిన ఎస్‌జీటీలను రిలీవ్ చేసి, వారి స్థానంలో విద్యావలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. డీఏను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్, నాయకులు విజయ్, ఆంజనేయులు, సరిత పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

దండేపల్లి: మండలంలోని వెల్గనూర్ ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు దండేపల్లి విద్యావనరుల కేంద్రంలో ఎంఐఎస్ నగేష్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. పాఠశాలలో 62మంది విద్యార్థులకు గాను ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజయ్య, నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిది మందికి సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లెరాజులు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, గోపతిరాజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ మహేంద్ర వర్ధంతి



నివాళులర్పిస్తున్న నాయకులు

మందమర్రిరూరల్: ప్రపంచ కార్మిక సంఘాల అధ్యక్షుడు కేఎల్ మహేంద్ర వర్ధంతిని ఏరియాలోని జీఎం ఆఫీస్ ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ హాజరై మహేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్మిక వర్గానికి ఆయన సాధించిన హక్కులను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు, జీఎం ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రజావాణికి స్పందన అంతంతే..

- మండల కేంద్రాల్లో అధికారులు హాజరుకాకపోవడంతో కలెక్టరేట్‌కి వెళ్తున్న ప్రజలు



దండేపల్లి: ప్రజావాణిలో పాల్గొన్న తహసీల్దార్ సంధ్యారాణి, ఇతర అధికారులు

దండేపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి స్పందన అంతంత మాత్రంగానే ఉంది. అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకావడం లేదు. అందుకు తగ్గట్టుగా అర్జీదారులు కూడా ఎవరూ రావడం లేదు. సమస్యలు పరిష్కారం కావడం లేదనే ఉద్దేశంతో చాలా మంది జిల్లా కేంద్రంలో నిర్వహించే కలెక్టరేట్‌కు వెళ్తున్నారు. దీంతో మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణికి పెద్దగా స్పందన కనిపించడం లేదు.

వేమనపల్లిలో అర్జీలు కరువు

వేమనపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజావాణిలో ఎలాంటి అర్జీలు రాలేదు. తహసీల్దార్ రమేష్, ఏపీఎం ఉమారాణి, పశువైద్యాధికారి పవన్‌కుమార్, ఎమ్మార్సీ రాజలింగు, అధికారులు రాజలింగు, లచ్చయ్య పాల్గొన్నారు.

కోతుల బెడద తగ్గించాలని వినతి

జన్నారం: గ్రామంలో కోతుల, కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతుందని వాటి బెడద తగ్గించేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో శశికళకు తిమ్మాపూర్ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో కోతులతో, కుక్కలతో అనేక మంది గాయపడుతున్నారని, ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు దృష్టి సారించి, కోతులు, కుక్కల బెడద నుంచి కాపాడేందుకు తగు చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ గ్రామస్తులు రవిశంకర్, రాజశేఖర్ కోరారు.

కాసిపేటలో...

కాసిపేట: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భూసమస్యకు సంబంధించి ఒక్క దరఖాస్తు మాత్రమే తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణసింగ్, తహసీల్దార్ భోజన్న, వ్యవసాయాధికారిణి వందన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, ఏపీవో నవీన్‌కుమార్ తదితరులున్నారు.



వేమనపల్లి: ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు



జన్నారం: ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తూ..



కాసిపేట: దరఖాస్తు అందిస్తున్న బాధితుడు

ఆదివాసీలను ప్రభుత్వం ఆదుకోవాలి



నినాదాలు చేస్తున్న ఆదివాసీలు

నెన్నెల: ఆదివాసీలను అభివృద్ధి దిశలో నడిపించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం చిత్తాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు జంపం లచ్చన్న అన్నారు. ఈ సందర్భంగా సోమవారం చిత్తాపూర్‌లో జెండా ఎగురవేసి మాట్లాడారు. ఆదివాసీలకు సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గూడాల్లో కనీస సదుపాయాలు లేవని ఆరోపించారు. చిత్తాపూర్ గ్రామంలో 100కుపైె ఆదివాసీ కుటుంబాలు ఉన్నప్పటికీ ఇక్కడ ఆదివాసీలపైన ప్రజాప్రతినిధులు చిన్నచూపుతున్నారని పేర్కొన్నారు. కోణంపేట, దమ్మిరెడ్డిపేట, పాటి గ్రామాలకు కనీస రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఆదివాసీలకు వైద్యం అందడం లేదని, ఇటీవల కోణంపేట గ్రామంలో రవాణా సౌకర్యం లేక సరైన సమయంలో అంబులెన్స్ రాక ఆదివాసీ యువకుడు జశ్వంత్ మరణించినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి ఆదివాసీల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటేష్, లక్ష్మయ్య, కిష్టక్క, రమేశ్, గణపతి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలని బీజేపీ ఆధ్వర్యంలో నిరసన



బురదరోడ్డుపై నిరసన తెలుపుతున్న నాయకులు

కాసిపేట: మండలంలోని కోనూర్ గ్రామపంచాయతీ పరిధి తంగళ్లపల్లి గ్రామానికి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో యువకులు, గ్రామస్తులతో కలిసి బురద రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు సూరం సంపత్ మాట్లాడుతూ.. గతంలో రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య రోడ్డు నిర్మాణం గాలికి వదిలేశారని, ప్రస్తుతం రోడ్డు వేయిస్తానని చెప్పిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ మళ్లీ ఆ సమస్యపై పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గ్రామంలో డ్రెయినేజీ, వీధి దీపాలు సక్రమంగా లేకున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారని విమర్శించారు. త్వరలో రోడ్డు నిర్మాణం చేపట్టనట్లయితే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

పోస్టాఫీస్ పథకాలు వినియోగించుకోవాలి

లక్సెట్టిపేట: పోస్టాఫీస్ ద్వారా అందించే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల పోస్టాఫీస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అధికారి రాథోడ్ రామారావు అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో సోమవారం పోస్టాఫీస్ పథకాలపై ప్రజలకు వివరించారు. అర్హులైన ఆసక్తి కల్గిన వారు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ప్రజలకు కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, ఎస్‌పీఎం సుప్రియ, తిరుపతిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన అభివృద్ధి పనులన్నింటిని వెంటనే పూర్తి చేయాలని, క్కుకలు, పందుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని, శ్మశాన వాటికల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

బదిలీ ఉద్యోగులకు వీడ్కోలు



చెన్నూర్‌లో సన్మానం పొందిన వైద్యులు

చెన్నూర్: చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత పన్నెండు సంవత్సరాలుగా విధులు నిర్వర్తించిన ఆరుగురు సీనియర్ ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు మంచిర్యాల, కుందారం ఆసుపత్రులకు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు పలికారు. శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు సన్మానం

శ్రీరాంపూర్: ఆర్కే.6 గ్రూపు నూతన ఏజెంట్‌గా బాధ్యతలు చేపట్టిన యన్. శ్రీధర్‌ను బీఎంఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో బీఎంఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి, ఇతర నాయకులు కలిసి సన్మానం చేసి స్వాగతం పలికారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఏజెంట్‌ను కోరారు. కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు రాగం రాజేందర్, గూడ శ్రీకాంత్, మంచాల రమేశ్, కుమ్మరి చంద్రశేఖర్, కృష్ణ, రమేశ్, సచిన్‌లు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం

భీమిని: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీవో, జూనియర్ అసిస్టెంట్, అటెండర్‌లు ట్రాన్స్‌ఫర్ కావడంతో వారిని సన్మానించారు. ఎంపీవో ప్రసాద్ దండేపల్లి మండలానికి, జూనియర్ అసిస్టెంట్ లలిత మంచిర్యాల జెడ్పీ ఆఫీస్‌కు, అటెండర్ అనిత బెల్లంపల్లి ఎంపీడీవో ఆఫీస్‌లకు ట్రాన్స్‌ఫర్ కావడంతో వారిని ఎంపీడీవో గంగామోహన్ సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శులు అనిల్‌కుమార్, తిరుపతి, ఉషాకిరణ్, శ్రీజ, శ్వేత, అజయ్, రమణ తదితరులు ఉన్నారు.

సమాచారం

నేడు బెల్లంపల్లి పట్టణ బంద్

బెల్లంపల్లి: పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం హిందు ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ బంద్‌కు పిలుపునిచ్చింది. పట్టణంలో ఉన్న వ్యాపార, వాణిజ్యవర్గాలు, విద్యాసంస్థలు, హోటల్స్, షాపింగ్ మాల్స్ స్వచ్ఛందంగా బంద్ పాటించి సహకరించాలని కోరారు.

ఆర్‌కేపీ పట్టణ బంద్‌కు పిలుపు

రామకృష్ణాపూర్: బంగ్లాదేశ్‌లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణ బంద్‌కు బీజేపీ పిలుపునిచ్చింది. పట్టణంలోని వి ద్యా, వ్యాపార సంఘాలు, ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సహకరించాలని పార్టీ సీనియర్ నాయకులు ఆరుముళ్ల పోషం, బంగారి వేణు, వేముల అశోక్, ధన్‌సింగ్ సోమవారం పిలుపునిచ్చారు.

నేడు హుండీ లెక్కింపు

చెన్నూర్: చెన్నూర్ మదనం పోచమ్మ ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఉద యం 11గంటలకు లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో ఎం.రవి తెలిపారు. హుండీ లెక్కింపునకు భక్తులు, పట్టణ ప్రజలు హాజరుకావాలని కోరారు.

ఓపెన్ టెన్త్ అడ్మిషన్లు ప్రారంభం

దండేపల్లి: 2024–25 విద్యాసంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందేందుకు అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని దండేపల్లి ఓపెన్‌స్కూల్ కో ఆర్డినేటర్ శంకర్‌గౌడ్, సహాయ కో ఆర్డినేటర్ రాజేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు సహాయ కో ఆర్డినేటర్ సెల్: 83097 69067 నంబర్‌లో సంప్రదించగలరు.

దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ తెలిపారు. బీఏ, బీకాం(జనరల్), ఎంపీసీ, ఎంబీజెడ్‌సీ కోర్సులలో ప్రవేశాలకు విద్యార్థులు ఈ నెల 17వరకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అర్హతలు, అవకాశాలను బట్టి సీట్ల కేటా యింపు ఉంటుందని తెలిపారు.

బీజేపీ మహిళా మోర్చా బైక్ ర్యాలీ



జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ



నాగాపూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు



మందమర్రిరూరల్: అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేస్తూ..

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు జాతీయ జెండాలను పట్టుకుని హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి, కార్యదర్శి వాణిశ్రీ, గోమాస కమల, పచ్చ స్వప్నరాణి, పట్టణ అధ్యక్షురాలు తిరుమల, తొగటి పద్మ, దీపరాణి, సరస్వతి, సరిత, వసంత, భారతి, పద్మ, ప్రవంతి, రమ్య, కవిత పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు మొర్ల శంకర్ అధ్యక్షతన మండలంలోని పొక్కూరు, నాగాపూర్ గ్రామాల్లో అంబేద్కర్, శివాజీ విగ్రహాల శుద్ధి కార్యక్రమం నిర్వహించి మాలలు వేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండపాక చారి, నాయకులు ఆలం బాపు, శివకృష్ణ, సత్యం, బుర్ర రాజశేఖర్, రాజేష్, రాజన్న, శ్రీనివాస్,మల్లేష్‌లు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని మామిడిగట్టులో గల అంబేద్కర్ విగ్రహాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు సుంకరి రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం శుద్ధితో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ చెన్నూర్ కన్వీనర్ అక్కల రమేశ్ హాజరై మాట్లాడారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండలంలో పలు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పట్టణంలోని సింగరేణి హైస్కూల్ ముందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద శుద్ధి చేసి పరిసరాలను పట్టణ కమిటీ నాయకులు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డిపో ఆవరణ అపరిశుభ్రం



మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల ఆర్టీసీ డిపోలో నిలిచిన నీటితో దుర్గంధం వెదజల్లుతోంది. వాటర్ ట్యాంకు సమీపంలో మురుగునీరు నిలిచి బురదమయంగా మారింది. వాష్‌రూంకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పటం లేదు. చిన్నపాటి చెక్కను బండలపై పెట్టి వెళ్లుతున్నారు. ఏమాత్రం అటూ ఇటైనా కిందపడి ప్రమాదం లేకపోలేదు. బురదలో కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు డిపో ఆవరణలో శుభ్రం చేసి ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

'కాకా కుటుంబాన్ని విమర్శించే అర్హత మంద కృష్ణకు లేదు'

పాతమంచిర్యాల: మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) కుటుంబాన్ని విమర్శించే నైతిక అర్హత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు లేదని మాల మహనాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు ఒక ప్రకటనలో అన్నారు. తెలంగాణలో సంపన్న దళితులు మాలలు అని, పార్లమెంట్‌ను కబ్జా చేశారని కాకా కుటుంబాన్ని ఉద్దేశించి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో మాదిగ సామాజిక వర్గంలో ఉన్న సంపన్నుల గురించి కాకుండా కాకా కుటుంబంపై విషం చిమ్ముతూ ప్రకటనలు చేయడం మానుకోవాలన్నారు. కాకా వెంకటస్వామి కేంద్ర కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, సీడబ్ల్యూసీ సభ్యుడిగా ఉండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సోనియా గాంధీని ఒప్పించారన్నారు. లక్షలాది మంది ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు ఇప్పించిన ఘనత కాకాకే చెందుతున్నారు. సింగరేణి సంస్థ మనుగడకు కృషి చేశారని, సింగరేణిలో కార్మికులకు పింఛన్ విధానాన్ని తీసుకొచ్చింది కాకానే అని గుర్తు చేశారు. వెంకటస్వామి కుమారుడు వివేక్ ప్రజాజీవితంలో ఉండి విశాఖ ట్రస్టు ద్వారా ప్రజల అవసరాలు తీర్చుతుంటే మంద కృష్ణకు కళ్లు మండి విషం చిమ్ముతున్నారని, ఇకపై కాకా కుటుంబంపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం

చెన్నూర్:స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వాచ్‌మెన్ యశోద, స్వీపర్ శంకరమ్మలు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కేజీబీవీ ప్రత్యేకాధికారి సుమలత అన్నారు. సమగ్ర శిక్ష ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల ఆవరణలో మృతుల చిత్ర పటాలకు పూల మాలలు సమర్పించి నివాళులర్పించారు. కస్తూర్బా విద్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో అంబులెన్స్ డ్రైవర్ అరెస్ట్

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని డీ మార్ట్ సమీపంలో తిర్యాణికి చెందిన మేకల సాయిరామ్ అంబులెన్స్ డ్రైవర్ మద్యం సేవిస్తుండగా రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై రాములు అంబులెన్స్‌ను తనిఖీ చేయగా అంబులెన్స్‌లో మూడు బీర్లు, ఆహార పదార్థాలు లభించాయి. సాయిరామ్‌కు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా మద్యం సేవించినట్లు తేలిందన్నారు. సాయిరామ్‌పై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ఆర్థిక సాయం

భీమిని: కన్నెపల్లి మండలంలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన పోడిశెట్టి అంజన్న అనే విద్యార్థికి పుదుచ్చేరి గవర్నమెంట్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్‌లో సీటు వచ్చింది. విద్యార్థి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో కాలేజీకి వెళ్లలేకపోతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాములు, వెంకటేష్, కరిపేత భీమయ్యలు కలిసి సోమవారం రూ.4వేలు ఆర్థిక సాయం అందజేశారు. దాతలు ముందుకొచ్చి తమ కుమారుడి చదువుకు సహకరించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

స్థల పరిశీలన

జైపూర్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణం కోసం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న స్థలాన్ని సోమవారం తహసీల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. నూతనంగా ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించినట్లుగా తెలిపారు.

ఓటరు జాబితాపై అవగాహన

కాసిపేట: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా తయారు చేయాలని ఎంపీవో షేక్ సబ్దర్‌అలీ సూచించారు. సోమవారం ఓటరు జాబితాపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. మెర్జింగ్ స్టేట్‌మెంట్ ఏ విధంగా తయారు చేయాలి, ఓటరు జాబితా వార్డుల వారీగా ఎలా సిద్ధం చేయాలనే అంశాలపై పూర్తి స్థాయిలో వివరించారు.

ప్రజల రక్షణ కోసమే పోలీసులు

శ్రీరాంపూర్: ప్రజల రక్షణ కోసమే పోలీసులున్నారని శ్రీరాంపూర్ ఎస్సై సంతోశ్ తెలిపారు. ఆదివారం కృష్ణాకాలనీలో పోలీస్ నైట్‌హాల్ట్స్ నిర్వహించారు. కాలనీల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించారు.

వైద్య శిబిరాలు

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని సుచిత్ర ఇన్ హాల్‌లో సోమవారం గర్మిళ్ల లయన్స్ క్లబ్, హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ, మంచిర్యాల ఆటో ఓనర్స్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 200మంది రోగులకు వైద్యచికిత్స అందించారు. 60మందిని కంటి శుక్లాల ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు.

వేమనపల్లి: మండలంలోని జాజులపేట, సుంపుటం గ్రామపంచాయతీల్లో వైద్యాధికారి రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.